క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బలరాముడు అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లు సోమవారం కొండేరు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట నాయకులు మందా శ్రీనాథ్, వడ్డేపల్లి శ్రీను, జోగుల రవి, రాంరెడ్డి, యోహాన్, తదితరులు ఉన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం

అలంపూర్ రూరల్: సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యమివ్వాలని సోమవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అధికారులు వివరించారు. మండల పరిధిలోని క్యాతూర్ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ సమావేశానికి వైద్యులు, వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటించాలని సూచించారు.

నర్సరీల పరిశీలన



మానవపాడు: మండలంలోని జల్లాపురం, బోరవెల్లి గ్రామాలలో సోమవారం ఎంపీడీఓ రమణారావు నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వివరాలు డిస్‌ప్లేలో అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



అయిజ: మండలంలోని ఉప్పలలో జమదగ్ని, జంబులేశ్వరి ఆలయంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన జూనియర్ విభాగం వృషభ రాజుల బల ప్రదర్శన (బండలాగు పోటీలను), అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలను బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ కేశవరావు ప్రారంభించారు. జాతరలు, ఉత్సవాలు చరిత్రను తెలుపుతాయన్నారు. రాత్రి వీరబ్రహ్మంగారి చరిత్ర నాటకం అందరిని ఆకట్టుకుంది.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గద్వాల అర్బన్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని సోమవారం విశిష్ట నోబుల్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం స్వచ్ఛ భారత్, శ్రేష్ఠ భారత్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని విశిష్ట నోబుల్ స్కూల్ విద్యార్థులు ఫ్లకార్డులు పట్టుకొని మొమిన్‌మహల్లా, రాఘవేంద్ర కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై కాలనీలవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.


రేపు అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలి

శాంతినగర్: యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకు, గొర్రెల కాపరుల సహకార సంఘానికి 100 ఎకరాల భూమి కేటాయించాలని, వివిధ డిమాండ్ల సాధనకోసం బుధవారం హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడిస్తున్నట్లు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి కొంకల అమర్‌యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. యాదవులంతా అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఆరుగురికి జైలు శిక్ష

మానవపాడు: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, వాహనాలు నడిపి పట్టుబడిన వారిని సోమవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి కవిత ముందు ఎస్‌ఐ సంతోష్ హాజరుపరిచారు. దీంతో జడ్జి విచారణ చేసి ఆరు మందికి జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనారోగ్యంతో సర్పంచ్ మృతి



రంగమ్మ(ఫైల్)

అయిజ: మండలంలోని సింధనూరు సర్పంచ్ రంగమ్మ(65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. శ్వాస తీసుకునేందుకు ఇబ్బందిపడుతుండటంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో కర్నూలులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రంగమ్మ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

‘కంటి వెలుగు’పై ప్రత్యేక శ్రద్ధ



గట్టులో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు



అలంపూర్‌లో కంటి వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది

అలంపూర్ రూరల్: కంటి వెలుగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రసూణరాణి అన్నారు. సోమవారం మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ పరిధి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అలంపూర్‌లో మొత్తం 153 మంది పరీక్షలు, క్యాతూర్ పీహెచ్‌సీలోని రైతు వేదికలో మొత్తం 115 మంది పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు రాఘవేంద్ర, రామస్వామి, మండల ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మీకాంత్, హెచ్‌ఏ బాలీశ్వరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు అంతంపల్లి గ్రామాల్లో సోమవారం కంటి వైద్య శిబిరాలు కొనసాగాయి. రెండు గ్రామాల్లో మొత్తం 274 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా, రీడింగ్ గ్లాసులు 13 మందికి పంపిణీ చేశారు. మంగళవారం లింగాపురంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు శశికిరణ్, తిమ్మప్పలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఊసేని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని పెద్దఆముదాలపాడలో సోమవారం సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ రోషన్నలు కంటివెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాంభూపాల్‌రెడ్డి, నబిసాబ్, వెంకటధర్మారెడ్డి, వైద్యసిబ్బంది యాకుబ్‌బాషా, చంద్రన్న, మాబమ్మ, చిట్టెమ్మ, పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా



గొందిమల్లలో పర్యటిస్తున్న సంపత్ కుమార్

అలంపూర్ రూరల్: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గొందిమల్ల ఝుంకారేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి హత్ సే హత్ జోడో యాత్రను ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలను కలుస్తు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 132 గ్రామలలో ప్రతి రోజు ఒక్కొక్క మండలంలోని నాలుగు గ్రామాలలో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం వరకు గొందిమల్ల, భైరంపల్లి గ్రామాలలో పర్యటించారు. సాయంత్రం బుక్కాపూర్, కోనరు గ్రామాలలో యాత్ర కొనసాగింది. ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు రాము, నర్సింహా, రామకృష్ణ, బిచ్చన్న, ఎల్లన్న, కోనేరు గోపాల్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెద్దాం

మల్దకల్: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెద్దామని, గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త, నాయకులు కలసికట్టుగా కృషి చేయాలని జోగుళాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా మండల కేంద్రంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అంతకుముందు ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శంకర్, బల్గెర నారాయణరెడ్డి, నల్లారెడ్డి, ఇసాక్, గౌస్, షేట్ జమాల్, నందు, ఇలియాస్ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ పేరుతో మోసం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

శాంతినగర్: బంగారు తెలంగాణ పేరులో సీఎం కేసీఆర్ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం వడ్డేపల్లి మండలంలోని కొంకలలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈనెల 10 నుంచి 25 వరకు తెలంగాణ వ్యాప్తంగా బూత్ కమిటీ మీటింగ్‌లు నిర్వహించాలని, ప్రతి బూత్‌లో బీజేపీ కార్యకర్తలు అత్యధికంగా పాల్గొనాలని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అందరం కృషిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ అధ్యక్షుడిగా రామకృష్ణ నాయుడును నియమించారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, రాజుగౌడ్, హరికృష్ణ, భీమసేన్‌రావ్, వీరాచారి, నాగరాజు, నరసింహ, వెంకటేష్‌యాదవ్, భగత్‌రెడ్డి, అంజి, లక్ష్మన్నగౌడ్, గుగ్గిళ్ల భీమన్న, శ్రీను, రామకృష్ణ, రమేష్, రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేద్దాం

మల్దకల్: బీజేపీని బలోపేతం చేద్దామని కార్యకర్తలకు అలంపూర్ అసెంబ్లీ కన్వీనర్ తిరుమల్‌రెడ్డి, గద్వాల అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ సర్పంచు దామ నాగరాజు ఇంటి ఆవరణలో మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల, నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు తెలపాలన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. టీఆర్‌ఎస్ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, రాజశేఖర్, గోపాల్‌రెడ్డి, లవన్న, దర్శెల్లి, గోవిందు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె సమస్యలను పట్టించుకోరా..!



అల్వలపాడులో రోడ్లపై నిలిచిన మురుగును పరిశీలిస్తున్న గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తాండవిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి మండలంలోని అల్వాలపాడులో రెండో విడత పల్లె నిద్ర చేశారు. సోమవారం ఉదయం గ్రామంలోని కాలనీల్లో పర్యటించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, దోమల బెడద అధికంగా ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆరు నెలలుగా ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం నేలపై పడ్డా ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లవన్న, రంగస్వామి, శాంతన్న, సుదర్శన్, మండల అధ్యక్షుడు గోవిందు, నాయకులు రాము, జమ్మన్న, దొడ్డన్న, కిష్టన్న, రవి, ఆశన్న, అంజి, రామకృష్ణ, ప్రేమ్‌రాజ్, బీసన్న, తిప్పన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునరుద్ధరణ

రాజోళి: కొద్ది నెలలుగా తుమ్మిళ్ల గ్రామానికి బస్సు సర్వీసు లేక దాదాపు 10 గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆర్‌టీసీ అధికారులతో మాట్లాడి తుమ్మిళ్ల గ్రామానికి బస్సును సర్వీసు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో సోమవారం తుమ్మిళ్లలో బస్సు రాకపోకలను కేశవరావు ప్రారంభించారు. తుమ్మిళ్లతో పాటు, ముండ్లదిన్నె, కొంకల, పెద్ద తాండ్రపాడు, అశోక్‌నగర్, చింతల్ క్యాంపు తదితర గ్రామాల వారికి బస్సు సర్వీసు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి రవి చందర్, సుందర్‌రాజు, వెంకటేష్, శాంతరాజ్, శంకర్ నాయుడు, పాల్గొన్నారు.

జోగుళాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



బంగారు శృతికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

జోగుళాంబ శక్తిపీఠం: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామివారి ఆలయాలను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బంగారు శృతి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.

విజేతలకు అభినందన

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): ఈ నెల 4, 5వ తేదీల్లో సూగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి, ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులను సర్పంచు వినీలారాణి, హెచ్‌ఎం కురుమయ్య, పీఈటీ నిరంజన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇదే విధంగా భవిష్యత్‌లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మండలానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

గద్వాల క్రైం: బస్సు ఢీ కొని ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బుర్దపేట కాలనీకి చెందిన రాములు ఉదయం ఇంటి నుంచి పని నిమిత్తం సైకిల్‌పై వెళ్తున్నాడు. అదేసమయంలో రాయచూర్ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ పట్టణంలోని గాంధీ చౌక్‌కు రాగానే ఎదురుగా వస్తున్న సైకిలిస్టును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సైకిలిస్టు రాములు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతడిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధిత కుటుంబ సభ్యుడు గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



గట్టు: ప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచు ధనలక్ష్మి నిర్వాహకులకు సూచించారు. సోమవారం ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

ఎర్రవల్లిచౌరస్తా: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీ సామాజిక వర్గానికి తక్కువ నిధులు కేటాయించి అన్యాయం చేసిందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్ అన్నారు. సోమవారం ఇటిక్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దమాషా ప్రకారం నిధులు కేటాయించలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, రాంబాబు, బీసన్న, తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల ఆందోళన

గట్టు: రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న తుమ్మలచెరువు గ్రామానికి చెందిన కావలి ఆంజనేయులును ఆదుకోవాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం రాయాపురం స్టేజీ దగ్గర ఏర్పాటు చేసిన క్యాంపు దగ్గర సోమవారం తుమ్మలచెరువు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా గ్రామస్తులు ప్రధాన గేటు దగ్గర ఆందోళన చేపట్టారు. రోడ్డు కాంట్రాక్టర్ మానవతాదృక్పథంతో స్పందించి ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకోవాలని తుమ్మలచెరువు గ్రామస్తులు కోరారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి



మల్దకల్: గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలని డాక్టర్ స్వరూపరాణి అన్నారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నెలనెలా వైద్య పరీక్షలతో పాటు వారి ఆరోగ్యం పట్ల తీసుకునే జాగ్రత్తలు వివరించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా జగదీశ్‌రెడ్డి

పెబ్బేరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా జగదీశ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ రామస్వామి బదిలీపై డీఎస్‌బీ, వనపర్తికి వెళ్లడంతో ఆయన స్థానంలో జగదీష్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

పశు సంపదను కాపాడుకుందాం



తనగలలో పరిశీలిస్తున్న ఎంపీపీ రజిత



కేటీదొడ్డిలోని మల్లాపురంలో ..

కేటీదొడ్డి: పశు సంపదను కాపాడుకుందామని సర్పంచులు అంబిక, సూర్యప్రకాష్ లు అన్నారు. సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లాపురం, పాతపాలెం గంగన్‌పల్లిలో గ్రామాల్లోని 8 నెలల వయస్సులోపు ఉన్న దూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూడలు వ్యాధి బారిన పడకుండా ముందస్తుగా ప్రభుత్వం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. మొత్తం 54 పశువులకు వ్యాక్సినేషన్ వేసినట్లు పశువైద్య సిబ్బంది మోహన్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, గోపాల్ మిత్రలు గోపాల్‌రెడ్డి, భీమయ్య, ఉన్నారు.

శాంతినగర్: గేదె, ఆవు దూడలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఎంపీపీ రజిత రైతులకు సూచించారు. సోమవారం వడ్డేపల్లి మండలంలోని తనగలలో దూడలకు బ్రుసెల్లోసిస్ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 29 మంది రైతులకు సంబంధించిన 195 ఆవు, గేదె దూడలకు టీకాలు వేసినట్లు వీఎల్‌ఓ వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లతీఫ్, రవి, కృష్ణ, వెంకటమ్మ, రాజులు పాల్గొన్నారు.

విత్తనపత్తి రైతులకు అన్యాయం



మాట్లాడుతున్న బుచ్చిబాబు

గద్వాల అర్బన్: జిల్లాలో అత్యధికంగా విత్తనపత్తి సాగు చేస్తున్న రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీడ్‌పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాతబస్టాండు ఎదుట ధర్నా చేపట్టామన్నారు. రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వలన్న, గోవిందు, ప్రేమ్‌రాజ్, కిష్టన్న, శివన్న ఉన్నారు.

అంగన్‌వాడీ ఆధునికీకరణకు సహకారం



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ అశోక్ కుమార్

అయిజ: అంగన్‌వాడీ ఆధునికీకరణకు అన్నివిధాలా సహకారం అందిస్తామని ఎస్‌బీఐ అయిజ బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎక్లాస్‌పురంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధునీకరించేందుకు ఎస్‌బీఐ నుంచి రూ.1.10 లక్షలు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. చిన్నారులను ఆకట్టుకునే విధంగా రంగుల బొమ్మలు వేయించాలని సూచించారు. అదేవిధంగా వ్యాటర్ ట్యాంక్, స్మార్ట్ టీవీ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారి రథం

ధరూరు: మండలంలోని అల్వలపాడు గ్రామంలోని తెలుగోనిపల్లి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 10న రథోత్సవం (ఉచ్చాయ మహోత్సవం)కి ఏర్పాట్లు చేస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8న అంకురార్పణ, ధ్వజారోహణం, 9న స్వామి వారి ఉపనయనం, తెప్పోత్సవం, పల్లకీసేవ, రాత్రి అఖండ భజన, 10న సాయంత్రం 6 గంటలకు ఉచ్చయ మహోత్సవం, 11న పల్లకిసేవ, 12న అవభృత స్నానం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య కేశవాచార్యులు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గద్వాల అర్బన్: దేశంలోని ప్రజాధనం మొత్తం ప్రమాదంలో పడిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆదానీ సంపద 2020వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 15శాతం పెరిగిందని ఆరోపించారు. ఎస్బీఐ, ఎల్ఐసీ సంస్థలు ఎలాంటి హామీలతో రూ. లక్షల కోట్లు రుణాలు ఆదానీకి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ ధర్నాలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, నాయకులు నారాయణ రెడ్డి, ఇసాక్, గౌస్, ఇలియాస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి



గోకులపాడులో పంటను పరిశీలిస్తున్న సక్రియానాయక్

మానవపాడు: వ్యవసాయం అధికారుల సూచనలు రైతులు పాటించాలని డివిజన్ వ్యవసాయ సంచాలకులు సక్రియానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గోకులపాడు, మానవపాడు, చెన్నిపాడు తదితర గ్రామాలలో 2022–23 సంవత్సరానికి సంబంధించిన యాసంగి పంటలను ఆయన పరిశీలించారు. మొక్కజొన్న, బంతి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మణిప్రకాశ్, రైతుల తదితరులు పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ తీగలు



ధరూరు: మండలంలోని ద్యాగదొడ్డి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ మోటార్లకు సంబంధించిన విద్యుత్ లైన్ తెగినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం తెగిన విద్యుత్ తీగలను సరి చేయాల్సిన విద్యుత్ శాఖ అధికారులు సాయంత్రం వరకు పట్టించుకోలేదని కొత్తపాలెం, మిర్జాపురం గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారుల తీరుపై ఆగ్రహంతో సబ్‌స్టేషన్‌కు వెళ్లి రైతులు ఆందోళన చేశారు. అయినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మత్స్యకారులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలి

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా ఎఫ్ఎల్‌డబ్ల్యూఈపీ ప్రోగ్రాం కింద పెబ్బేరు మత్స్య కళాశాల విద్యార్థులకు 7 రోజుల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తునట్లు అసోసియేట్ డీన్ డా.నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని మత్స్య సహకార సంఘం వారితో సమావేశం నిర్వహించి, సంఘం లావాదేవీలు, రిజర్వాయర్ నుంచి చేపల సేకరణ, సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చర్చించి వారికి పలు సూచనలు చేశారు.